

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి




**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పందికొక్కుల్లా బొక్కేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులకు వరంగా మారింది. తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలంలోని పలు గ్రామాల నుండి సేకరించిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతు గత మూడేళ్లుగా కొనసాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని, వారి ద్వారా బియ్యం పేదల నుండి సేకరించి ఆటోల్లో తరలిస్తే అనుమానం వస్తుందని బైకుల ద్వారా తరలించకపోతున్నారు.



# పేదల బియ్యం బొక్కేస్తున్నారు..!

## బహిరంగంగా ద్విచక్ర హహనాల్లో అక్రమంగా తరలింపు

సోమవారం రావులపాడు గ్రామం నుండి పట్టపగలే రేషన్ బియ్యాన్ని తరలించుకు పోతున్నారు. అక్రమ వ్యాపారం సజావుగా సాగడానికి ప్రభుత్వ పరంగా పలు శాఖ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో యదేచ్ఛగా పెళ్ళకూరు మండలం నుండి ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిపోతోంది. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపి కట్టడి చేయాల్సిన పోలీస్, రెవెన్యూ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎందుకు పట్టించుకోకపోవడం లేదని పలు విమర్శలు ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక అక్రమ వ్యాపారాలను కట్టడి చేస్తూ, సూత్రధారులను పట్టుకొని చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజల కోరుతున్నారు.

## మారిషస్ దేశాధ్యక్షునికి ఘన స్వాగతం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకు న్న మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, ఘనస్వాగతం పలికారు. వీరితో పాటు శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## ఎట్టకేలకు కాన్వొకేషన్ నోటిఫికేషన్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

ఎస్వీయూ అధికారులు ఎట్టకేలకు 63 నుంచి 68వ కాన్వొ కేషన్లకు నోటిఫికేషన్ విడుదల చేశారు. వర్సిటీ పరిధిలో 2018 నుంచి 2024 వరకు యూజీ, పీజీ, పీహెచ్‌ఎ, ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు కాన్వొకేషన్ పట్టా కోసం ధరఖా స్తు చేసుకోవాలని మంగళవారం కం ట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వచ్చేనెల 20వ తేదీలోపు వర్సిటీకి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా ప్రతిభ అవార్డులు ప్రధానం

**ప్రతిభ విద్యార్థులు సమాజాభివృద్ధిలో కీలకం : పలువురు ప్రముఖులు ఉద్ఘటన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యా ప్రతిభతో రాణించిన విద్యార్థులు ఉన్నత లక్ష్యలతో ఎదిగి సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పలువురు ప్రముఖులు ఉద్ఘటించారు. మహతి ఆడిటోరియం వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిపూర్ణానంద స్వామీ, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూక స్వామి బాలాజీ, ఆరణి జగన్, రోబో డైనర్ రెస్టారెంట్ అధినేత భరత్ కుమార్ రెడ్డి, అను ఒకేషనల్ కలశాల అధినేత మురళి మోహన్ యాదవ్, కార్పొరేటర్ అన్నా అనిత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని, తద్వారా వారు సమాజానికి

మిగతా 4లో..






### స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి కార్యక్రమాలపై

## వర్చువల్ సమావేశం

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి మంగళవారం స్వర్ణ నారావారిపల్లె నందు సంక్రాంతి సందర్భంగా అభివృద్ధికి సంబంధించి ప్రారంభించబోవు భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ నారావారిపల్లె నందు సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి అభివృద్ధికి సంబంధించి ప్రారంభించబోవు

మిగతా 5లో..

### జనవరి 9 నుండి ఆన్‌లైన్‌లో

## శ్రీవాణి దర్శన టికెట్లు

**నెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు**

**తిరుమల మేజర్ న్యూస్,** తిరుమలలో ఆఫ్ లైన్ శ్రీవాణి దర్శన టికెట్ల జారీ నిలిపివేత. యథావిధిగా ఇప్పటికే అమలులో ఉన్న శ్రీవాణి దర్శన టికెట్ల అడ్వాన్స్ బుకింగ్, తిరుపతి విమానాశ్రయంలోని ఆఫ్ లైన్ కరెంట్ బుకింగ్ విధానం.భక్తుల సౌకర్యార్థం, పరిపాలనా అవసరాల

మిగతా 5లో..

## ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికలు సమయంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన ఎన్నికలు హామీలు అమలులో భాగంగా నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలపై రూ.4,498 కోట్లు అన్ని వర్గాలు ప్రజలపై విద్యుత్ భారం పడకుండా

మిగతా 5లో..





## రాష్ట్ర బెస్త అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మన శ్రీధర్

**తడ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కూటమి ప్రభుత్వానికి అండగా ఉండి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన కూటమి నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమించారు. అందులో భాగంగా తడ మండలం వాటం బేడు కుప్పం గ్రామానికి చెందిన బొమ్మన శ్రీధర్ కు రాష్ట్ర బెస్త అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారు. మంగళవారం విజయవాడలో ఉన్న గొల్లపూడి బీసీ భవనంలో రాష్ట్ర బెస్త అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మన శ్రీధర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మత్స్యకార సంక్షమ సమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు అనకుల శ్రీనివాసులు పాల్గొని చైర్మన్ ఛాంబర్ లో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో తడ మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు బెస్త కార్మికులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 100 రోజుల యాక్షన్ ప్లాన్ పక్కగా అమలు చేయాలి



**కుప్పం, మేజర్ న్యూస్:** పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పక్కగా అమలు చేయాలని చిత్తూరు డివైఈవో ఇందిరా పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని పరమసముద్రం కస్తూరిబా గురుకుల పాఠశాలను మంగళవారం సాయంత్రం డివైఈవో ఇందిరా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ఏ విధంగా అమలు అవుతుంది అని ఆరా తీశారు.తప్పనిసరిగా వందరోజుల యాక్షన్ ప్లాన్ ను పక్కాగా అమలు చేయాలని, ప్రతి విద్యార్థిని అత్యుత్తమ మార్కులతో పాస్ అవ్వాలని ఆమె పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.

## వివాహేతర సంబంధం వల్ల ఇద్దరు మృతి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వివాహేతర సంబంధం తోనే మహిళను హత్య చేసి ఆపై ఆత్మహత్య చేసుకునాడు ఓ వ్యక్తి, వివరాలు ఇలా ఉన్నాయి ,గుత్తి వారి పల్లి కి చెందిన సోమశేఖర్ ఐదు సంవత్సరాలుగా తిరుపతి కొర్లగుంట మారుతి నగర్ లో నివాసముంటూ ఓ గ్యాస్ ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో జీవకోనకు చెందిన సాంబలక్ష్మ (40) తో సోమశేఖర్ వివాహేతర సంబంధం పెట్టుకుని సజావుగా కాపురం సాగిస్తున్నారు, ఇద్దరు మధ్య మనస్పర్ధలు వల్ల సాంబలక్ష్మని హత్య చేసి అనంతరం అతను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు సోమశేఖర్ (37) విషయం తెలుసుకున్న ఈస్ట్ డిఎస్పి భక్తవత్సలం, సీఐ శ్రీనివాసులు, ఎస్సై స్వాతి బృందం కోట్లగుంట ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాలను రుయా మార్చురీకి తరలించారు

## పేకాట రాయుళ్ల అరెస్ట్ నగదు స్వాధీనం



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతీపురం మండలం రేగడదిన్నె పల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు రాళ్ళబూదుగూరు పోలీసులు తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ వారి సిబ్బంది దాడి నిర్వహించగా చంద్రప్ప అనే వ్యక్తితో పాటు మరొ ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ. 4,430 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# రాస్ మునిరత్నం సేవలు మరువలేనివి

### బిఏ.ఐ.టి.ఎస్ చైర్మన్ గంగిరెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ. డా.గుత్తా మునిరత్నం 90వ జయంతి సందర్భంగా మంగళవారం కరకంబాడి రాస్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో రాస్ ప్రధాన కార్యదర్శి డా.వెంకటరత్నం ఆదేశాలతో వృద్ధులకు చేతి కర్రలు, దుప్పట్లు, బియ్యం, ఉచితంగా అందజేశారు. ముందుగా కళాశాల చైర్మన్ గంగిరెడ్డి జ్యోతి ప్రజ్వలనం గావించి ప్రారంభోత్సవం చేసి రాస్ మునిరత్నం చేసిన సేవలు మరువలేము. తన వైవాహిక జీవితాన్ని సామాన్యుల కోసం అంకితమిచ్చి అమరుడైనారని, ఆయనతో మాకు దీర్ఘకాలికంగా పరిచయస్తులమని, భారతదేశం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అందించిన గొప్పద దూరదృష్టి గల వ్యక్తి అని కొనియాడారు. ప్రస్తుతం ఆయన లేకున్నా తన ఆశయాలను ప్రస్తుత రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం కొనసాగిస్తున్నారని తెలియజేశారు. అలాగే అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎస్వీ. ఆర్.ఆర్. జి జి హెచ్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో 134 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజీ బాల వికాస్ మేనేజర్ రమేష్ రెడ్డి, రాస్_ వి కే డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, రాస్ నిర్వాహకులు రవి, అన్బలగన్, రామాంజులు, నాగేంద్ర, స్వాతి, ఇందుమతి , జ్యోతి, నాగమణి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు పట్టాదారు పాసు బుక్‌ల పంపిణీ



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఆభాక పంచాయితీ పరిధిలోని కొమ్మినేని పల్లిలో ఏర్పాటు చేసిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్, కిలవల విజయ శ్రీ పాల్గొని అర్హులైన రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వే పూర్తి చేసిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రాజముద్ర ముద్రించిన పాసు పుస్తకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఇందులో ఏమైన తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు కూడ అవకాశం ఉందన్నారు. రైతు క్షమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు సుదీర్గ అనుభవంతో అటు అభివృద్ధి ఇటు సంక్షమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కొక్కు శంకరయ్య, పాకం వెంకటసుబ్బయ్య, సుదాకర్ రెడ్డి, బుజ్జయ్య, వెంకటేష్, తిరుపాలు, ధనపాలు తదితరులు పాల్గొన్నారు.

## నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు



**నగరి, మేజర్ న్యూస్:** స్థానిక నగరి నారాయణ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అమెరికా సంయుక్త రాష్ట్రాల అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రాజెక్టుకు ఎంపిక కావడంతో నారాయణ పాఠశాలల ఎ.జి.యం డా ఎ, శ్రీనివాసులు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మన పరిసరాలలో అణువణువ సైన్సే తో కూడి ఉందని శాస్త్రీరంగ అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు అవగాహనయ్యే విధంగా తెలిపారు. ఈ కార్య్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డా.మహేష్ నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులకు నాసా కిట్‌ను బహుకరించారు. డా మహేష్, ప్రిన్సిపల్ కార్తీక్ విద్యార్థుల ప్రతి భను ప్రశంసిస్తూ శాస్త్రీయ ఆలోచనలను అలవరచుకొని శాస్త్రి సాంకేతిక రంగానికి కృషి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. కిరణ్, డీన్. యువరాణి. నాసా ఇన్చార్జ్ దేవి పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల వాగ్వాదం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలం, గానుగచింత గ్రామపంచాయతీ లోని రైతు సేవ కేంద్రంలో యూరియా కోసం రైతులకు అధికారుల,కూటమి నాయ కుల మధ్య వాగ్వాదం జరిగింది. గానుగచింత రైతు సేవా కేంద్రానికి 400 బస్తాల యూరియా సరఫరా చేశారు. యూరియా దొరకని రైతులు అధికారులతో, కూటమి నాయకులతో వాగ్వా దానికి దిగారు. రైతుసేవ కేంద్రం ఇంచార్జ్ రాజేశ్వరి రైతులకు సర్దిచెప్పి అందరికీ యూరియా ఆదే విధంగా చూస్తామని తెలిపారు.

# త్రైమాసిక బాలల రక్షణ కమిటీ సమావేశం




**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాస్ – చైల్డ్ ఫండ్ సంస్థ రేణిగుంట మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో గల బాలాజీ బాల వికాస్ కార్యాలయంలో త్రైమాసిక బాలల రక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ బీబీవీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలోని 0- 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల రక్షణ కొరకు గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతినెలా సమావేశం నిర్వహించుకుని పిల్లల సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాల గురించి చర్చిస్తారు. ప్రతి గ్రామంలో గల కమిటీలు సభ్యులందరూ త్రైమాసిక సమావేశానికి హాజరై గత మూడు నెలల్లో జరిగిన సమావేశాలలో గుర్తించిన సమస్యల గుర్తించామని తెలిపారు. అలాగే గ్రామస్థాయి కమిటీల బలోపేతానికి కావలసిన ప్రణాళికను రూపొందించుకోవడం, పిల్లల రక్షణలో తమ వంతు బాధ్యత వహించడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. డిసిపిఓ శివ శంకర్ మాట్లాడుతూ బాలల సంక్షమ కమిటీలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలో పిల్లలకు ఎటువంటి సమస్యలు రాకుండా సంరక్షంచుకోవచ్చని తెలియజేశారు. పిల్లలకు ఏ విధమైన సమస్యలను గుర్తించిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహం చేయడం వలన ఆడపిల్ల జీవితంలో జరిగే నష్టాల గురించి శారీరక, మానసిక అనారోగ్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి.యు కౌన్సిలర్ కల్పన, రాస్ కో ఆర్డినేటర్ భారతి, వి.ఎల్.సి.పి.సి సభ్యులు మరియు రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు అన్నదానం చేపట్టిన లయన్స్ క్లబ్ ఆఫ్

**రేణిగుంట, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అధ్యర్యంలో ఈ నెల 11తేది వరకు జరుగుతున్న సేవా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రేణిగుంటలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే లయన్స్ రాజేందర్ కుమారుడు సాయి మహేష్ జన్మదినం సందర్భంగా పాత చెక్ పోస్ట్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షలు జూలియన్ రాజు మాట్లాడుతూ సాయి గణేష్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం హర్షనీయమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రేణిగుంట లయన్స్ పాండ్యన్, నవీన్, మునిరత్నం, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌తో ఎమ్మెల్యే థామస్ చర్చలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ కలెక్టరేట్లో కలెక్టర్ సుమిత్ కుమార్ తో చర్చించారు. ఎన్ డి ఆర్, ఎఫ్ టి డబ్ల్యూ జెడ్ ప్రతినిధుల బృందంతో ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో కలిసి సమీక్షంచారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుతో జీడీ నెల్లూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగాలు రానున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో పార్లమెంట్ అగ్రికల్చర్ కమిటీ., సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, సినీ నటి సురేఖ వాణి, సుప్రిత., ప్రొడ్యూసర్ లోహిత్, కేవీఎన్ ప్రొడక్షన్ అధినేత వెంకట్ నారాయణలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి, పట్టువస్త్రంతో సత్కరించారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** నిజామాబాద్ కు చెందిన కటకం శ్రీనివాస్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం ఉదయం రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

## రైతు సంక్షమమే కూటమి లక్ష్యం : పిట్టి రవికుమార్

**– రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ**



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ పిట్టివానిపల్లి అధ్యక్షలు పిట్టి రవికుమార్ పేర్కొన్నారు.సోమవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పిట్టివానిపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో రీసర్వే జరిగిన రంగనాథపురం,పాదర్తివారి కండ్రిగ రెవెన్యూ పరిధిలోని రైతులకు రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.గతానికి భిన్నంగా ప్రభుత్వ రాజముద్రతో మాత్రమే పాస్ పుస్తకాలను పంపిణీ చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్ కుమార్,మల్లాం సాగునీటి సంఘ అధ్యక్షలు దువ్వూరు మస్తాన్ రెడ్డి,మల్లాం పిఏసిఎస్ అధ్యక్షలు రామిశెట్టి హరినాథ్,మల్లాం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పత్రి బుజ్జయ్య, సర్వేయర్ వెంకటేశ్వర్లు, వీఆర్వో శివ,రైతులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తహశిల్దార్ ను కలిసిన జనసైనికులు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు తహశిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామయ్యను వాకాడు ఏఎంసి డైరెక్టర్,జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి బసవనూరు భాస్కర్, జనసేన నాయకులు టక్కోలు శేఖర్, కావలి రాజా, వెంబేటి శంకర్, చేనుమాటి అక్బర్, కుమార్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సహకార సంఘాల సమస్యలు పట్టవా?

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాల సిబ్బంది సమస్యలు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు ఆరోపించారు. యూనియన్ జేఏసీ పిలుపుమేరకు సమస్యలు పరిష్కారించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయసును 60 నుండి 62 సంవత్సరాలు పెంచాలని 2019 తర్వాత సంఘాలలో చేరిన వారిని రెగ్యులర్ చేయాలని గ్రాట్యూటీ పది లక్షలకు పెంచాలని తదితర డిమాండ్స్ పై ఆందోళన కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షలు గోవర్ధన్ రెడ్డి జనరల్ సెక్రటరీ రామానాయుడు ట్రెజరర్ మల్లికార్జున్ గౌడ్ వివిధ బ్రాంచ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధిసంస్థ చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షలు డా. పసుపులేటి హరిప్రసాద్ ని మంగళవారం పుంగనూరు జనసేన నాయకులు కోలా సోమశేఖర్, నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్, పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ, శివ మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజాసమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుళ్లేలా సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, ప్రజలకు అందుబాటులో ఉండే కార్యక్రమాలపై కీలకంగా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు.

## మార్చిలోపు పన్ను బకాయిలు చెల్లించండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ పన్ను బకాయిలు మార్చిలోపు చెల్లించాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పన్ను బకాయిల చెల్లింపులపై రైల్వే, దూరదర్శన్, ఈ ఎస్ ఐ, నేషనల్ సంస్కృత యూనివర్సిటీ, ఆదాయ పన్ను శాఖ, టిటిడి, స్విమ్స్, తెలుగు గంగ, అలిండియా రేడియో, కమర్షియల్ టాక్స్, పోలీస్, యూత్ హాస్టల్, ఎస్వీయు, మహిళా వర్సిటీ, వెటర్నరీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, విద్యుత్ శాఖ, డి.ఆర్.డి.ఏ తదితర విభాగాల అధికారులతో మంగళవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఎక్కువ పన్నులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. నగరంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణకు నిధులు తక్కువగా ఉన్నాయని తెలిపారు. మార్చి లోపు అధికారులు పెండింగ్ లో ఉన్న బిల్లులు అందరూ చెలిస్తే నగరంలో అభివృద్ధి పనులు చేసేందుకు వీలుంటుందని తెలుప్పారు. పన్ను బకాయిలు చెల్లించని యెడల డ్రైనేజి, నీటి సరఫరాను తొలగిస్తామని తెలియజేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలకాల్వ కండ్రిగ భూములు పరిశ్రమలకు కేటాయించారు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పరిధిలోని 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న నక్కలకాల్వకండ్రిగ లోని భూములు పూర్తిగా పరిశ్రమలకు కేటాయించినట్లు ఎపిఐఐసి జోనల్ మేనేజర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో వికసిత్ భారత్ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి నక్కలకాల్వ కండ్రిగ భూములపై స్పష్టత ఇవ్వాలని కోరారు. చిల్లకూరు మండలం నక్కలకాల్వ కండ్రిగ గ్రామ పరిధిలో ఉన్న భూములు 2010లో ఈ భూమి సీలింగ్ భూమిగా గుర్తించిన నేపథ్యంలో మొత్తం 54.50 ఎకరాలను ప్రభుత్వం ఏపీఐఐసీకి కేటాయించిందని తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఈ భూమిపై కోర్టును ఆశ్రయించినప్పటికీ ప్రభుత్వానిదేనని కోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చిందని వివరించారు. అదనంగా ప్రభుత్వం ఏపీఐఐసీకి కేటాయించిన భూమిని పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించవచ్చని కోర్టు అనుమతి ఇచ్చిందని తెలిపారు. 2025లో సుమారు 40 ఎకరాల భూమిని కొన్ని కంపెనీలకు రిజిస్టర్ చేయడం జరిగిందని, మిగిలిన భూమిని కూడా త్వరలో పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. నక్కలకాల్వ కండ్రిగలోని 54.50 ఎకరాల భూమి పూర్తిగా ఏపీఐఐసీ ఆధీనంలోనే ఉందని, ఈ భూమికి ప్రైవేట్ వ్యక్తులతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు , ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, నెల్లూరు ఇంచార్జ మేయర్, దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ను కలసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని మంగళవారం శ్రీ తాతయ్య గుంట ఆలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారి దర్శనానికి బయలుదేరు వెళ్లారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ కలసిన వారిలో కార్పొరేటర్ అన్నా అనిత, తెలుగు యువత నేతలు రంజిత్ నాయుడు, హర్ష కూడా ఉన్నారు.

## పాపాట్ రావ్ ను సత్కరించిన బి ఎం జి రెడ్డి బృందం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మహరాష్ట్ర షిరిడి మేయర్ పాపాట్ రావ్ ఘనంగా సత్కరించిన రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎం జి రెడ్డి మరియు మిత్ర బృందం. తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రేణిగుంటలో మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రియా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ లక్ష్మపతి రాయల్, తెలుగుదేశం యువత రాజా, భరత్, తులసి, ఢిల్లీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## మునిరత్నం ఆశయ సాధన కోసం కృషి : డా.వెంకటరత్నం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితిని స్థాపించి ఎంతోమంది పేదలకు చేయూతనందించి వారి జీవితాల్లో వెలిగిన నింపిన మహనీయుడు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం అని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం తెలిపారు. గుత్తా మునిరత్నం 90వ జయంతి మంగళవారం రాస్ సేవా నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం హాజరై ఆయన విగ్రహాలకు పూలుమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు విడదీయరాని అనుబంధం ఉందని, ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన తమకు మార్గదర్శకులని వారు వేసిన ప్రతి అడుగు తమకి ఆదర్శమని తెలిపారు. తామంతా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికీ నాలుగు కోట్ల మంది ప్రజల రక్తం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాస్ లబ్దిదారులు, మహిళా సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులు రాస్ సిబ్బంది సహకారంతో స్వచ్ఛందంగా 200 యూనిట్లను రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు ప్రోత్సాహక సర్టిఫైట్లు తో పాటు సర్టిఫైట్స్, ఫ్రూట్ జ్యూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కార్య నిర్వాహక సభ్యులు డాక్టర్ మహేందర్ రెడ్డి, ఆర్కే ఎంటర్ప్రైజెస్ అధినేత జి.బాలాజీ చౌదరి యస్. కృష్ణమూర్తి నాయుడు, ఎ.అంకమ నాయుడు, రాస్ సిబ్బంది ఆర్కే.ప్రసాద్ వి.నాగరాజు, సి.యువరాజు, ఎ.మోహన్, నందిని, సుధారాణి, కవిత, అరుణ ఏంజెల్ తో పాటు వివిధ విభాగాల సిబ్బంది, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎంయు ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఎన్ఎంయు శ్రీకాళహస్తి డిపో జోనల్ కమిటీ పిలుపు మేరకు, కడప జోన్ వ్యాప్తంగా అపరిష్కృతంగా వున్న సమస్యలపై శ్రీకాళహస్తి డిపో గేట్ వద్ద ఎర్ర బ్యాడ్జీలు ధరించి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు ఆధ్వర్యంలో గేట్ ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా డి పి టి ఓ అధికారి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన స్త్రీశక్తి పథకాన్ని నీరు కార్చే విధంగా జిల్లాలో అధికంగా స్రీలు ప్రయాణించే మార్గంలో బస్సులను, సిబ్బందిని పెంచకుండా ప్రభుత్వనికి చెడ్డ పేరు తెచ్చే విధంగా జిల్లా డిపిటిఓ ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అదే విధంగా క్రింది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కింది ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కడప జోన్ 52 డిపోలలో అన్ని డిపోల్లో ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/19 ను ఖచ్చితంగా అమలు చేయాలి. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ కు న్యాయంగా రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వాలి, తిరుపతి, కడప జిల్లాలు సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి, గ్యారేజ్ లో అసిస్టెంట్ మెకానిక్, డిప్యూటీ మెకానిక్,ఆర్టిజాన్స్, లీడింగ్ హ్యాండ్ పదోన్నతులు ఇవ్వాలి, జోన్ లొ వున్న అన్ని కేటగిరిల్లో ప్రమోషన్లు ద్వారా భర్తీ చేయాలి. ఆర్టీసి సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టాలి. జోన్ లో వున్న అన్ని కేటగిరిలకు సంబంధించి గ్రేడ్-1 ప్రమోషన్లు మంజూరు చేయాలి. జోన్ లొ వున్న అన్ని కేటగిరిలకు ఏ ఎస్ ఎస్ -స్పెషల్ గ్రేడ్లు మంజూరు చేయాలి.జోనల్, జిల్లా అధికారుల వద్ద వున్న అప్పీలు అన్ని సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలి.



# పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తా ఎమ్మెల్యే

**కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు ఎమ్మెల్యే థామస్**




**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తానని ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు మంగళవారం ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లకు ఉత్తమ కార్యకర్త అవార్డు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థమస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డారు ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు కలిగిస్తానని అన్నారు. తనకు అవార్డు రాలేదని ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయకూడదని పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు ఇప్పించానని పనులను ఇచ్చామని అన్నారు. అందరు కలిసికట్టుగా స్థానిక సంస్థ ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి యాప్‌లో చురుగ్గా పనిచేసిన బూత్ కన్వీనర్లకు ఉత్తమ కార్యకర్త అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వామిదాస్, రుద్రయ్య నాయుడు, చంగల్రాయ యాదవ్, మోహన్ మురళి, మండల ప్రధానకార్యదర్శి వెంకటాచలం, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, ఎస్ఆర్‌పురం సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు పాలసముద్రం మండల సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ నాయుడు, యువ నాయకుడు హరీష్ యాదవ్, నాయకులు బల్లా దేవరాజు నాయుడు, వెదురుకుప్పం పిఎసి చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పయ్య, మాధవ నాయుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చందు, గురునాథం, మధు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిభ అవార్డులు ప్రధానం

(మొదటిపేజీ తరువాయి)

దోహదపడాలని కోరారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ అవతల ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరిగి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యలను సాధించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతూ విద్యా, సాంస్కృతిక రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతిభ అవార్డ్స్ ను ప్రధానం చేస్తున్నామని తెలియజేశారు. ప్రతి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యార్థుల సంక్షమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. అనంతరం అతిథులచే వివిధ విద్యాసంస్థలకు చెందిన ప్రతిభ విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించి అభినందించారు. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తార్ భాష, రాయలసీమ అధ్యక్షులు ఉత్తన్న, తిరుపతి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, నగర అధ్యక్షులు లచ్చన్నగారి వెంకటేష్, ఎస్వీయూ అధ్యక్షులు నిఖిల్, ఎస్వీయూ ఉపాధ్యక్షులు అశోక్, నాయకులు రంజిత్, మౌలానా భాష, పూర్ణ, శ్రీపతి నాయక్, నాగార్జున, ఏపీ స్టూడెంట్స్ జేఏసీ కమిటీ విద్యార్థులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా వ్యవసాయాధికారి మురళీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులు అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పలువురు వ్యవదయా రైతులు సద్వియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళీ పిలుపునిచ్చారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఐరాల మండలం చినకాంపల్లి గ్రామంలో జిల్లా ఎడిఏ ఉమా, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ, జిల్లా ఎపిసియన్ఎఫ్ డిపియం శివశంకర్, ఐరాల మండల పశువైద్య అధికారి, సుధాకర్ రెడ్డిలు మంగళవారం ఉదయం పర్యటించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు పంటలకు యూరియాను అధిక మోతాదుతో వాడకం వలన రైతులకు జరిగే నష్టాల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే యూరియా తగినమోతాదులో వాడకం వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు తెగుళ్ళు నివారణ అవుతుందన్నారు. అలాగే పశువైద్య అధికారి మాట్లాడుతూ పాడి రైతులు పశు గ్రాసమునకు యూరియా వాడకం వలన పాల ఉత్పత్తి తగ్గడమే కాకుండా వెన్నశాతం తగ్గే అవకాశం ఉందన్నారు. అందుచేత పాడిరైతులందరూ గడ్డి కోసిన తరువాత యూరియా వాడకం తగించాలని సూచించారు.



# టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌ను కలసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని మంగళవారం తాతయ్యగుంట ఆలయంలో రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ తోటవాసుదేవ్‌రాయల్, తాతయ్యగుంట గంగమ్మఆలయ చైర్మన్ నైనార్ మహేష్‌యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం టూరిజంకార్పొరేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులతో కలిసి తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి దర్శనానికి బయలుదేరు వెళ్లారు. ఆయనను కలసిన వారిలో కార్పొరేటర్ అన్నా అనిత, తెలుగుయువత నేతలు రంజిత్‌నాయుడు, హర్ష ఉన్నారు.

# టి-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించన సిఐ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టి-20 క్రికెట్ టోర్నమెంట్‌ను సిఐ కిషోర్‌బాబు ప్రారంభించారు. మంగళవారం ఈ పోటీల్లో పలు ప్రభుత్వ శాఖల క్రీడాకారులు, ప్రింట్



# చెప్పారంటే... చేయరంతే.. ఇదీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నైజం

**ఏటా జనవరి మొదటి తారీకున జాబ్ కేలండర్ ప్రకటిస్తామన్న హామీ ఏమయింది**

**చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలో మర్మమేమిటి?**

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలుపుదలపై ఆగ్రహం**

**వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయ కుమార్ రెడ్డి**

**తడ, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్రంలో రైతులు, ఉద్యోగులు, కార్మిక వర్గాలు కూటమి ప్రభుత్వ చర్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు బోలింగాల పాడు జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, 18 నెలల తర్వాత కూడా ఏపీపీఎస్సీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని, నిరుద్యోగులకు స్పష్టమైన తేది, వివరాలు తెలియక పోవడం వల్ల గందరగోళం, అసంతృప్తి పెరిగిందని స్పష్టం చేశారు. అంతేకాక, ఇటీవల ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్ రహస్యం గా విదేశీ పర్యటనలకు వెళ్లడం, ప్రజలకు తెలియకపోవడం ప్రజల్లో ఆందోళన, అనుమానాలను పెంచిందన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి మూడురోజుల ముందు లోకేష్ ప్రత్యేక విమానంలో వెళ్లి, తరువాత చంద్రబాబు వెళ్లడం, ఎవరు ఎందుకు వెళ్ళారో, అక్కడ ఏమి జరిగిందో ప్రజలకు తెలియకపోవడం అనుమానాలను సృష్టిస్తుందన్నారు. అలాగే ఎయిర్ పోర్ట్ నిర్మాణం వంటి ప్రాజెక్టులపై ప్రత్యేక పథకాలు, అనుమతులు, వేగవంతమైన పనులు కోసం అప్పట్లో మాజీ సీఎం జగన్ చూపించిన చొరవ భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తవడంలో స్పష్టంగా కనిపించిందని, కానీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకపోవడం, రహస్యవిదేశీ పర్యటనల కారణంగా ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా పెరిగిందని జయ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. కేవలం స్వప్రయోజనాల కోసం చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను నిలిపివేశారని, ఈనిర్ణయం రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజలకు తీవ్ర ప్రతికూలత కలిగించిందని, చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ రాష్ట్రప్రజల ప్రయోజనాలను కాపాడడంలో విఫలమయ్యాడన్నారు. రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు మొదటి నుంచి వ్యతిరేకత చూపుతూ, కేటాయించిన ఎయిమ్స్, లా యూనివర్సిటీ, హైకోర్టులను అమరావతికి తరలించాడని, రాయలసీమ ఎమ్మెల్యేలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని, రాష్ట్రాభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేసే చోట చంద్రబాబు చేసిన తప్పుకు బాధ్యత వహించాల్సిందని ఆయన హెచ్చరించారు. వైయస్ జగన్ రాయలసీమ ప్రయోజనాల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రాజెక్టును నిలిపి వేయించాడని, ఇది రాయలసీమ ప్రాంత ప్రజలకు మరణశాసనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షమానికి కూటమి కృషి... ఏఎంసి చైర్మన్

**రైతుల సంక్షేమంపై మార్కెట్ కమిటీ సమావేశం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రైతులకు మెరుగైన సేవలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం మంగళవారం నాయుడుపేట మార్కెట్ యార్డు కార్యాలయంలో నిర్వహించారు. ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో 2025వ సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లో మార్కెట్ కమిటీ యొక్క ఆదాయం గురించి సెక్రటరీ ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులకు వివరించారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులు గురించి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కమిటీ సభ్యులకు వివరించారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కి నిర్దేశించిన ఆదాయ లక్ష్యన్ని చేరుకునేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని ఉయ్యాల ప్రవీణ్ కోరారు. వ్యవసాయ మార్కెట్ ఆదాయంలో ఉంటే రైతులకి అన్ని విధాలుగా మనం సహకరించొచ్చు అన్ని తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులకి జీతాన్నిఅందించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కిల్లారి గోపి, ఇతర డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



## స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ వర్చువల్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను – అభివృద్ధిలో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై వర్చువల్‌గా సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర



సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పనులు పూర్తయ్యేటట్లు చూడాలని తెలిపారు. పక్రుతి వ్యవసాయం, అనిమల్ హాస్టల్, సబ్ స్టేషన్, రంగంపేట మోడల్ స్కూలు నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డిఐఎన్‌సి, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారావారిపల్లి నందు జరిగిన స్కిల్ డెవలప్మెంట్ భవనం,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డిఐఎన్‌సి, శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి వారి ఆలయంనకు వెళ్ళు సిసి రోడ్డు, 33/11 వి ఇండోర్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే మూలపల్లి చెరువు పరిశీలిస్తారన్నారు. అలాగే డిఆర్‌డిఏ ఉన్నతి ద్వారా మహిళలకు ఈ ఆటోలు పంపిణి కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కావున సంబందించిన అధికారులు సమన్వయంతో విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫిరెన్స్ లో డిపిఓ సుశీలా దేవి, డిఆర్‌డిఎ పి డి శోభన్ బాబు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డిసిఎస్‌హెచ్ ఆనందమూర్తి, పంచాయతీరాజ్ ఎస్సీ మధుసూదన్, ఇరిగేషన్ అధికారి రాధాకృష్ణ, ఏపిఎస్ పి డిసిఎల్‌ఎస్ ఈ చంద్రశేఖర్, చంద్రగిరి ఆర్ అండ్ బి డిఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## జనవరి 9 నుండి ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు

(మొదటిపేజీ తరువాయి)

దృష్ట్యా టీటీడీ శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు తిరుమలలో ఆఫ్‌లైన్ కౌంటర్ల ద్వారా జారీ చేస్తున్న టికెట్లను జనవరి 9 నుండి రోజువారి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించనున్నారు. ఈ మేరకు తిరుమలలో రోజువారి విధానంలో ఆఫ్‌లైన్ ద్వారా జారీ చేస్తున్న 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్‌లైన్ ద్వారా రోజూవారి కరెంట్ బుకింగ్‌లోకి మార్చనున్నారు. ఈ టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసి, మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంచుతారు. టికెట్ పొందిన భక్తులు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనానికి రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఒక్క కుటుంబానికి 1o3 సభ్యులు (మొత్తం నలుగురు) మాత్రమే టికెట్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది. టికెట్ల బుకింగ్‌లో దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్ ధృవీకరణ, మొబైల్ నంబర్ వంటి వివరాలు తప్పనిసరి. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వడ్ విధానంలో భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. తద్వారా ఆఫ్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు క్యూలైన్ లో నిరీక్షించే సమస్య తొలగిపోతుంది. ఈ నూతన విధానాన్ని నెల రోజులపాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. అదేవిధంగా రోజుకు 500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ అడ్వాన్స్ బుకింగ్ విధానంలో ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. మూడు నెలల అనంతరం ఈ విధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తిరుపతి విమా నాశ్రయంలో ప్రతిరోజూ భక్తులకు ఆఫ్ లైన్ విధానంలో జారీ చేస్తున్న 200 టికెట్ల జారీ విధానం కూడా యథావిధిగా కొనసాగనుంది. అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొంది చుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

## ఏపి హిస్టరీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వియూ ఆర్కియాలజీ విభాగ మాజీ ఆచార్యులు నాగోలు కృష్ణారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల మూడు నాలుగు తేదీలలో గుంటూరు జిల్లా నంబూరు వివిఐటిలో చరిత్ర కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయనను ఎంపిక చేశారు. మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో ఆయన కొనసాగనున్నారు. గత 30 సంవత్సరాలుగా నాగోలు కృష్ణారెడ్డి ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్‌తో కార్యనిర్వాహక సభ్యుడిగా ఉన్నారు. వీరు 20 పుస్తకాలు, 100 పైగా వ్యాసాలు ప్రచురించారు. ఇటీవల ఆయన రాసిన నాగేటి తడి దీర్ఘ కావ్యం విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు.



## ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పించారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2019–24 మధ్యకాలంలో ట్రూఅప్‌చార్జీలు రూ.4498 7కోట్లు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ భారాన్ని ప్రజలపై వేయొద్దని, ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించటం ప్రజలకు మేలు చేసే విషయంగా పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపీఈ ఆర్సి ఏర్పాటు అయిన 1999 నుండి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలు నమోదు అవుతున్నాయన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీల్లో యూనిట్కు 13 పైసలు తగ్గించిందని తెలియజేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేలకోట్ల ట్రూ అప్ ద్వారాన్ని ప్రజలపై పడకుండా చూడటం చారిత్రాత్మక నిర్ణయంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభివర్ణించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రమాణ స్వీకారం రోజున రాష్ట్ర ప్రజలుపై విద్యుత్ చార్జీల భారం లేకుండా చుస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి తన అయిదేళ్ళ అస్తవ్యస్త పాలన విధానాల ద్వారా 5 ఏళ్ళ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. 2019లో మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్రఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ ను కొనుగోలు ద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలకు మోయలేని అప్పులు భారం మిగిల్చారని విమర్శల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.3.50 చొప్పున వసూలు చేయగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలకనిర్ణయం తీసుకొని యూనిట్కు రూ.1.50 తగ్గించి ఆక్వా రైతులకు ఊరట కల్పించారని బొజ్జల గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్స్ అందించడంతో పాటు బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ కోతల నుండి ప్రజలను విముక్తి కల్పించడమే కాకుండా విద్యుత్‌చార్జీల భారం కూడా పడకుండా తప్పించి రాష్ట్ర ప్రజ లకు ఆపద్బాంధవుడిగా మారారని ప్రశంసించారు, ప్రజల సంక్షమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలన్నారు.

## ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు సలహాలు సూచనలు అందించాలి

**నిర్దేశించిన లక్ష్యలను అధిగమించాలి**

**జిల్లాలో, పాడి రైతులకు, ఉద్యానవన పంటలు పండించే రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పించుచున్నది**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉద్యానవన పంటలు పండించే రైతులకు ఈనెల మార్చి 31వ తేదీ లోపు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంఐడిహెచ్, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన, ఆయిల్ ఫామ్ సాగు కింద రైతులకు 32 కోట్ల రూపాయలు ఖర్చు చేపడుతున్నామని తెలిపారు, ఉద్యాన వన శాఖ అధికారులు క్షత్రస్థాయిలో, రైతు సమస్యలను గుర్తించి రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి తద్వారా తక్కువ సాగు ఖర్చులతో అధిక ఆదాయం పొందడానికి రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ స్కీమ్స్‌కు సంబంధించిన బిల్లులను వారానికి మూడు పర్యాయాలు బిల్లులు ప్రపోజల్ కొరకు నా అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో పాడి, ఉద్యానవన రైతులకు అనేక రాయితీలు కల్పించుచున్నామన్నారు. మామిడి, దానిమ్మ, టిస్యుకల్చర్ అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, నేరేడు, ఉసిరి, చింత, బత్తాయి, సీతాఫలము పంటల సాగు విస్తీర్ణము పెంచడానికి 40 శాతం రాయితీ అందించుట.

**పూల సాగు...** 50 శాతం రాయితీపై చామంతి, బంతి, రోజా, సంపంగి సాగును ప్రోత్సహించుట.

**రక్షత సేద్యం...** అధిక విలువ గల ఉద్యాన పంటల సాగును పాలిహౌసులు, షేడ్ నెట్ హౌసులు ద్వారా పండించుట 50శాతం రాయితీ, కోతానంతర యాజమాన్యం పాక్ హౌసులు, శీతల గిడ్డంగుల ఏర్పాటు, పండ్లు కూరగాయలను ఎక్కువ కాలము నిల్వ ఉంచి, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతు ఆదాయాన్ని పెంచుట. (ప్యాక్ హౌసులు 50 శాతం శీతల గిడ్డంగులు 35 శాతం రాయితీ, నీటి నిల్వ వసతిని కల్పించుట: సామూహిక మరియు వ్యక్తిగత పంట కుంటలకు 50 శాతం రాయితీపై నీటి వసతిని కల్పించుట. మామిడి కాయల నాణ్యత పెంచడానికి కవర్లు అందించుట, జిల్లాలో నగరి, విజయపురం, నింద్ర, కార్వేటినగరం, జి.డి. నెల్లూరు ఎస్‌ఆర్.పురం మండలాలలో ఆయిల్ పామ్ తోటలను 300 హెక్టారులలో సబ్సిడీని ప్రోత్సహించడం. జిల్లాలో పాడి పరిశ్రమలపై ఆధారపడిన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఉద్యానవన శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. త్వరలో జరిగే సమావేశంలో ఖచ్చితంగా ట్రెజరీ అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, బంగారుపాళ్యం క్లస్టరు, శాంతపురం క్లస్టరు, వీకోట క్లస్టరు ఉద్యానవన శాఖ అధికారులు కొన్ని అంశాలలో వెనకబడి ఉన్నారని, నిర్దేశించిన లక్ష్యలను అధిగమించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి డిడి మురళి, ఏడి కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్ ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**– డిఆర్ఓ మోహన్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** పెన్షనర్ సంబంధించిన పలు ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ సంస్థల లో పనిచేయు ఉద్యోగస్తులకు సంబంధించిన పదవీ విరమణ పొందిన వెంటనే పలు ప్రయోజనాలపై ఉమ్మడి చిత్తూరు జిల్లా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్. కమీషనర్ ఆఫ్ లేబర్ ఒ డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ ఆఫీసర్, చిత్తూరు పారిశ్రామికవేత్తలు మంగేష్, జైన్ ఫామ్ ఫ్రెష్, ఆసిఫ్, లోకేష్ సిపిఫ్ ఇండియా, జిల్లా ఉపాధి అధికారి పద్మజ, ప్రాంతీయ పిఎఫ్ కమిషనర్ బి.టి. సత్ష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈఎస్ఐ ఎం మధు సూధన్, వి రామకృష్ణ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారి రవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ చిన్నారావు, డిప్యూటీ కమీషనర్ సేల్స్ టాక్స్ వి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ లతో చీఫ్ కమిషనర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూ లకు సంబందించి రెవెన్యూ క్లినిక్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ నిర్వహించగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకరేశ్వర్ పాల్గొన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిజిఆర్ఎస్, మీ భూమి మీ హక్కు సంబందించి రెవెన్యూ క్లినిక్ ల నందు ఆడంగల్, 22 ఏ,వెబ్ ల్యాండ్, ఓఆర్‌సి ఎమ్ఎస్, మీ సేవ, డిజిటల్ – పిజికల్ రికార్డ్స్, రీ సర్వే, ఐవిఆర్ఎస్, ఆర్ఓఆర్ఎఫ్ లైన్, మ్యుటేషన్స్, జీరో ఖాతా, జాయింట్ ఎల్‌పిఎమ్, క్యాస్ట్ వెరిఫికేషన్, వాటర్ టాక్స్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ దిశా నిర్దేశం చేసారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు. తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, తిరుపతి తహసీల్దార్ సురేష్,సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో భూ హక్కులకు భరోసా కల్పిస్తున్నామని, రాజకీయ ఫొటోలు తొలగించి, రీ–సర్వే లోపాలు పరిష్కరించి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ తెలిపారు.కుప్పం మండలం వెందుగంపల్లి, గోనుగూరు పంచాయతిలో రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం జగన్ ప్రభుత్వంలో చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి రైతులకు సర్వహక్కులు కల్పిస్తూ నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం పట్ల, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల రైతులు ఇది మరో స్వాతంత్ర్యంగా భావిస్తున్నారని అన్నారు.వయసు తో సంబంధం లేకుండా,అన్ని వర్గాల ప్రజల క్షమం కోసం ఈ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, తరతరాలు గుర్తు పెట్టుకుంటా యని, చరిత్రలో నిలిచిపోతారని ఆయన కొనియాడారు.రీసర్వే జరిగిన ప్రాంతాల్లో ప్రజలకు పారదర్శకంగా పుస్తకాల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కడ నెంబర్ రామచంద్రన్, క్లస్టర్ ఇంచార్జి వేడి, పార్థసారథి, అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ కళాశాలలో తనిఖీలుచేసిన సమగ్ర శిశు రీజనల్ కోఆర్డినేటర్

**తడ, మేజర్ న్యూస్:** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర శిశు రిజనల్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ రావు తనిఖీలు చేశారు. శనివారం రాత్రి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వెంకటలక్ష్మ మొదటి అంతస్తు నుండి కింద పడిపోయి తీవ్రంగా గాయా లు పడిన విషయం విధితమే. దీంతో రీజనల్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ రావు కళాశాలను పరిశీలించి విద్యార్థులను, సిబ్బంది నుంచి వివరాలను సేకరించారు. ప్రతి చిన్న విషయానికి ఆందోళన చెంది కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా కళాశాల సిబ్బందికి కూడా పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈఓ లు మల్లికార్జున రావు, వేముల ,జిసిడిఓ పుష్ప, హౌసింగ్ అధికారి కృష్ణ తేజ తదితరులు ఉన్నారు.

## యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ లను యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్. మహేష్ బాబు ఆవిష్కరించారు. యర్రావారి పాలెం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలసి డైరీ, క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, విద్యా ప్రమాణాల అభివృద్ధి కోసం యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణం, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్.సుబ్రమణ్యం, యూటీఎఫ్ నాయకులు కోశాధికారి ఆర్. సురేష్ బాబు, ఆర్. జయరామ్, బాలసుబ్రమ్యం, సుదర్శన్, సుబ్బరాజు, భారతి, కవిత, అలియాస్ బేగం, రోజా, సుజాత, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ఆహ్వానం పలుకుతూ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ

**– ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ప్రతి ఏటా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు ఈ నెల 10,11 తేదీలలో ఆహ్వానం పలుకుతూ కాలేజీ విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరియు పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు అందరిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పక్షుల యొక్క జీవవైవిధ్యాన్ని తెలియపరిచేందుకే ఈ పండుగను జరుపుకుంటున్నామని, ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగకు సూళ్లూరుపేట, అట్టకాని తిప్ప, శ్రీ సిటీ, ఇరకం, నేలపట్టు, బీవీ పాలెం, ఉబ్బలమడుగు, తదితర ప్రాంతాలలో పర్యాటకులు వెళ్లి ఆహ్లాదకరంగా గడిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, రెండు రోజులు జరిగే ఈ క్రిమినంగా ఫెస్టివల్ లో ప్రతిరోజు సాయంత్రం సూళ్లూరుపేట కాలేజీ గ్రౌండ్ నందు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ తిలకించాలని, ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి కమిటీ సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరు కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. పై కార్యక్రమంలో జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు, పోలీస్ సిబ్బంది, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## భూ సరిహద్దుల రీ సర్వేలో గందరగోళం రైతుల ఆవేదన



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగరాలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న పేయనపల్లి గ్రామంలో భూ సరిహద్దుల రీ సర్వే కారణంగా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీసర్వే ప్రక్రియలో జరిగిన లోపాల వల్ల పొలాల సరిహద్దులు మారిపోయాయని, కొందరి భూములు జాయింట్ ఎల్పీఎంలుగా చూపిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పేయనపల్లి గ్రామంలో గుడిపాల ఎంఆర్వో కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ క్యాంప్ నిర్వహించగా, ఈ క్యాంప్‌లో మొత్తం 31 భూ సంబంధిత ఫిర్యాదులు నమోదు అయ్యాయి. వీటిలో ఎక్కువగా భూ సరిహద్దుల తేడాలు, రీసర్వే మ్యాప్‌ల్లో తప్పులు, జాయింట్ ఎల్పీఎంలుగా నమోదు కావడం వంటి సమస్యలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నమోదైన ప్రతి ఫిర్యాదుపై ఈనెల 8వ తేదీ నుండి 31.01.2026 వరకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తామని, సంబంధిత రైతులకు ముందుగానే షెడ్యూల్ తెలియజేశామని అధికారులు స్పష్టం చేశారు. సమస్యలను ప్రత్యక్ష పరిశీలన ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**యాదమరి, మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను మండల విద్యాశాఖాధికారి ప్రసాద్ అందజేశారు. మంగళవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మాత్రమే పరిమితం కాక విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సులభతరంగా స్టడీ మెటీరియల్ తయారుచేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన మండలంలోని యాదమరి, కొటాలం, వరిగపల్లి, పి.గొల్లపల్లి పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థులకు పుస్తక సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా, మండల అధ్యక్షులు మధన్ మోహన్ రెడ్డి, సుబ్రమణ్య పిళ్ళై, ప్రధానోపాధ్యాయులు హేమలత, యూసఫ్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ టిడిపి కార్యకర్తకు ప్రశంసా పత్రం



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గంగాధర నెల్లూరు పంచాయతీ గంగాధర నెల్లూరు దళితవాడకు చెందిన గోపి సుపరిపాలన తొలి అడుగు చురుగ్గా పాల్గొన్నందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థమస్ చేతులు మీదుగా ఉత్తమ కార్యకర్తగా నియోజవర్గ టిడిపి టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి ఎం. గోపికి ప్రశంసా పత్రం అందజేశారు.

## చిత్తూరులో 1.1 కిలోల గంజాయి స్వాధీనం

**ఇద్దరు నిందితుల అరెస్ట్...**
**– వన్ టౌన్ సిఐ మహేశ్వర**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు(హరిబాబు 42),(పవన్ కళ్యాణ్) లను చిత్తూరు వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.1 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వరుకు అందిన సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం 3.40 గంటల సమయంలో బండపల్లి అడవిలో నల్లటి కవర్‌తో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద 1.1 కిలోల గంజాయి లభ్యమైంది.నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో వేగంగా స్పందించి నిందితులను పట్టుకున్న చిత్తూరు వన్ టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ గంజాయి స్వాధీనం



**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు పంచాయతీ పరిధిలో మంగళవారం నిషేధిత గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని రాళ్ళబూదుగూరు పోలీసులు అరెస్ట్ చేశారు.శాంతీపురం మండల డిప్యూటీ తహశీల్దారు నందిని దేవి మరియు స్థానిక వీఆర్వో శ్రీనివాసులు ల సహకారంతో రాళ్ళబూదుగూరు పోలీసులు దాడి నిర్వహించగా చిన్నారి దిడ్డి పంచాయతీ ఎస్ గొల్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు.నిందితుడి వద్ద నుంచి రూ. 2,000 విలువైన 200 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, సంబంధిత కోర్టుకు తరలించడం జరిగింది అని రాళ్ళబూదుగూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ తెలిపారు.

## సమస్యల పరిష్కారంకే కరెంటోళ్ల జనాబాట

**– విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కారం చూపేందుకే కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఎస్‌పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్, జిల్లా నోడల్ అధికారి ఎం. కృష్ణారెడ్డి అన్నారు.కరెంటోళ్ల జన బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెనుమూరు మండలం మాణిక్యారాయనపల్లి, రాఘరెడ్డి పల్లి గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎవి ఉన్న ఈ జన బాట కార్యక్రమం ద్వారా గుర్తించిపరిష్కారంచూపుతామన్నరు. పెనుమూరు–పూతలపట్టు రహదారిలో ఇబ్బంధికరం గా ఉన్న 11 వి లైను ను గుర్తించి వెంటనే అక్కడిక్కడే 2 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి రహదారిలో సమస్యనుపరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ శేషాద్రి రెడ్డి, ఏ ఈ తులసీ ప్రసాద్, ఎల్ ఐ ప్రభాకర్ రెడ్డి, ఎల్ ఎం రాజేంద్ర రెడ్డి, నౌషాద్ బాషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుర్రె రాధాకృష్ణ కు కార్పొరేటర్లు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ చైర్మన్ బుర్రె రాధాకృష్ణ(గాంధీ)ని కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. శ్రీవారి దర్శనార్థం తిరుపతికి చేరుకున్న ఆయనకు కార్పొరేటర్లు ఎస్కే బాబు, నరసింహ, నరేంద్ర ఘన స్వాగతం పలికారు. బుర్రె రాధాకృష్ణను ఘనంగా సన్మానించి శ్రీవారి ప్రతిమను కానుకగా అందజేశారు. అనంతరం ఆయన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. చైర్మన్ సన్మానించిన వారిలో నాయకులు తిరుత్తణి వేణుగోపాల్, కుమార్, ప్రిన్స్ బాబు, అవిలాల మురళి, నాగరాజు, మోహన్, శ్రీను ఉన్నారు.



## శుభారాం డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పుంగనూరు. మేజర్ న్యూస్:** పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశులు ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో అధ్యాపకబృందం విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణం నూతన శోభ సంతరించుకునేలా రంగవల్లులు, భోగిమంటలు వేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, అధ్యాపకులు శ్రీనివాస్, అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనుల తనిఖీ చేసిన ఎంపీడీఓ

**శాంతిపురం, మేజర్ న్యూస్:** సి.బందపల్లె గ్రామంలో త్రాగునీటి సరఫరా పారిశుధ్యపనులను ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ పరిశీలించారు. ఈ సంధర్భంగా గ్రామస్తులు చాలా కాలం క్రితం వేసిన పైపులు పాడైనందున బాగు చేయించవలసినదిగా ఎంపీడీవోను కోరారు. దీనిపై స్పందిస్తూ పాడైన +× పైపుల స్థానంలో కొత్త +× పైపులు వేయించవలసినదిగా స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇంజినీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగునీరు రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్ర వాతావరణం వున్నదని గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ భూగర్భ మురుగునీటి కాలువ వి జి డి లు మంజూరైనవని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే గ్రామాలలో సరఫరా చేసిన వీధి దీపాలు ఇంకనూ అధనముగా 10 వీధి దీపాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం

– – సెవెన్ హిల్స్ సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు ఓబిఆర్ కంటిలో ఓ బి ఆర్ కండిగలో మంగళవారం వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫార్మా ప్రాక్టీస్ విభాగం సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఆకుకూరలు పాలు వంటి ఆహారం తీసుకోవాలన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి,మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను మంగళవారం ఆర్అండ్‌బి కార్యాలయం నందు ఆవిష్కరించి సూర్య పత్రిక యాజమాన్యానికి, పాఠకులకు తిరుపతి జిల్లా రహదారులు భవనాలు శాఖ అధికారి రాజా నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి



**తడ, మేజర్ న్యూస్ :** తడ రైల్వే స్టేషన్ నందు మంగళవారం సుమారు 2.30 గంటల సమయం లో సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని మహిళ రైల్వే స్టేషన్ నందు మెయిన్ ఎంట్రెన్స్ నుండి ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ నుండి రెండో నెంబర్ ప్లాట్ ఫామ్ వైపు రైలు పట్టాలు దాటి వెళుతుండగా ఎగువ రైలు మార్గంలో బిట్రగుంట నుండి రాయపురం వెళుతున్న స్పెషల్ పార్సిల్ గూడ్స్ ట్రైన్ 00654 ను గమనించకుండా ఉండటం వల్ల కానీ లేక ఉద్దేశం పూరకంగానే సద రుపై తెలిపిన గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతురాలు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు, మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు పెట్టి, సూళ్లూరుపేట జి ఆర్‌పిఎ పి హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతురాలి ఆచూకీ తెలిసినవారు సూళ్లూరుపేట జిఆర్పి పోలీసు వారికి తెలియపరచవలసిందిగా కోరారు.

## పర్యాటకంగా గంగమ్మ ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తాం

**– శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దర్శించుకున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ యాదవ్..**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** పర్యాటకంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి స్వయాన చెల్లెలైన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా టూరిజం శాఖ తరపున సహకరిస్తామని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ తెలిపారు. మంగళవారం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయాన్ని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ యాదవ్ తో పాటు కుటుంబ సభ్యులకు శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్, గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయం ప్రాశస్త్యాన్ని, ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను బాలాజీకి చైర్మన్ మహేష్ యాదవ్ వివరించారు. అనంతరం వారికి ఆలయ అమ్మవారి పసుపు, కుంకుమతో పాటు తీర్థ ప్రసాదా లను అందజేశారు. అనంతరం మీడియాతో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఆసక్తి చూపుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలు పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి దిశగా ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఆ దిశగా కోట్ల రూపాయలు నిధులను కూడా విడుదల చేశారన్నారు.. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ఆలయాల సందర్శనకు వచ్చే పర్యాటకులు, భక్తుల నిమిత్తం తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని కూడా ఆలయ దర్శినిలో చేర్చే విధంగా ప్రత్యేక చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఏవి ఏమైనా రానున్న రోజుల్లో గంగమ్మ ఆలయ అభివృద్ధికి టూరిజం శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

**–ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా కొనసాగుతున్న కరెంటోళ్ళ జనబాట కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం తిరుపతి జిల్లా, నారావారిపల్లె, కందుల వారిపల్లి గ్రామాల్లో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్) పి.అయూబ్ ఖాన్,సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నరెడ్డెప్పలతో కలిసి పర్యటించారు.ఆయా గ్రామాల్లో విద్యుత్తు లైన్లు,రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ పనితీరును పరిశీలించి,సోలార్ విద్యుత్ వినియోగం,విద్యుత్ బిల్లు అంశాలపై వినియోగదారులు పట్టాభి నాయుడు, రాజేశ్వరమ్మలతోనూ,విద్యుత్ సరఫరా తీరుపై గిరి నాయుడు,కేశవులు నాయుడులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా తిరుపతి,చిత్తూరు, నెల్లూరు,అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి,కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సర్కిల్,డివిజన్,సబ్ డివిజన్,సెక్షన్ స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు.అదేవిధంగా సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా గ్రామాల్లో ఃకరెంటోళ్ళ జనబాటఃను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది నిర్దేశిత గ్రామాల్లో పర్యటించిన నేపథ్యంలో 11 వి,ఎల్ టి, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించడం, విద్యుత్తు లైనుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, వాలిపోయిన స్తంభాలను సరి చేయడం,కిందకి వేలాడే విద్యుత్తు లైనులను సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా కంచెను ఏర్పాటు చేయడం తదితర సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంజీ రమేష్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** సూర్య నేటి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కారకంబాడి పంచాయతీ సర్పంచ్ కొండ రెడ్డి ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎంజీ రమేష్. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎంజీ రమేష్ మాట్లాడుతూ సరికొత్త ప్రయోగాలు కథనాలతో ప్రజలకు అందించే సూర్య నేటి దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయ సిబ్బందికి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనాథ శవానికి పోలీసుల దహన క్రియలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో భిక్షటన చేసి జీవించే వృద్ధుడు మంగళవారం చనిపోవడం జరిగింది. ఇతనికి ఎవరు లేకపోవడం తో సిఐ సుబ్బరాయుడు సూచనల మేరకు ఏఎస్ఐ అశ్వర్ధనారాయణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, శవానికి పోస్టుమార్టం నిర్వహించి మున్సిపల్ కార్మికులతో కలిసి దహన క్రియలు నిర్వహించారు. అనాథ శవానికి దహన క్రియలు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని పట్టణ ప్రజలు అభినందించారు.



## ఆర్టీసీ కార్మికుల ధర్నా

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసి డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మంగళవారం ధర్నా చేసి, నిరసన తెలిపారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత సర్క్యూలర్ 1/19 ను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్టర్లకు , మెకానిక్‌లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఆర్టీసి ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు.



## కబ్జాకు ప్రయత్నిస్తే కేసులు నమోదు చూస్తాం

**మంగళం, మేజర్‌న్యూస్:** తిరుపతి మంగళం చెన్నయ్య గుంట లెక్క దాఖలు సర్వేనెంబర్ 222/5 లో అక్రమదారు లు జెసిబి పెట్టి చదును చేసి మట్టి తోలుతుండగా తిరుపతి అర్బన్ మండలం రెవెన్యూ సిబ్బంది మంగళవారం వెళ్లి ఆక్రమణదారుల ప్రభుత్వ భూమి కబ్జాను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 222/5 సర్వే నెంబర్‌లో కాలువ పరంబోకే ఒక ఎకరా పైగా ఉందని, ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఆ స్థలంలో బోర్డు నాటడం జరిగింది.



## పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా వ్యవసాయ అధికారి మురళీ**

**ఐరాల, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ రైతులు అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పలువురు వ్యవదయా రైతులు సద్వి ఐయోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళీ పిలుపునిచ్చారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఐరాల మండలం చినకాంపల్లి గ్రామంలో జిల్లా ఎడి ఏ ఉమా, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ, జిల్లా ఎ పి సి యన్ ఎఫ్ డి పి యం శివశంకర్, ఐరాల మండల పశువు వైద్య అధికారి, సుధాకర్ రెడ్డిలు మంగళవారం ఉదయం పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవదయా అధికారి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు పంటలకు యూరియాను అధిక మోతాదుతో వాడకం వలన రైతులకు జరిగే నష్టాల గురించి క్లుప్తంగా వివరించారు..అలాగే యూరియా తగినమోతాదులో వాడకం వల్ల పంట దిగుబడి పెరగడం తోపాటు తెగుళ్ళు నివారణ అవుతుందన్నారు. అలాగే పశు వైద్య అధికారి మాట్లాడుతూ పాడి రైతులు పశుగ్రాసమునకు యూరియా వాడకం వలన పాల ఉత్పత్తి తగ్గడమే కాకుండా వెన్నశాతం తగ్గే అవకాశం ఉందని అన్నారు. అందుచేత పాడిరైతులు అందరూ గడ్డి కోసిన తరువాత యూరియా వాడకం తగించాలని సూచించారు.

## పద్మావతీ అమ్మవారిని దర్శించుకున్న మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోగుల్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోగుల్ మంగళవారం సాయంత్రం తిరుచానూరులోని పద్మావతీ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయానికి చేరుకున్న మారిషస్ అధ్యక్షుడికి టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం పూర్తయ్యాక ధరమ్ బీర్ గోగుల్‌కి టిటిడి జేఈవో తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, సివిఎస్వో వి.మురళీకృష్ణ, పలువురు టిటిడి అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను మంగళవారం ఆ విష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో మారిషస్ ప్రెసిడెంట్.. స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, అధికారులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు మంగళవారం మారిషస్ ప్రెసిడెంట్ థరమ్ బీర్ గోకుల్ మారిషస్ మంగళవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, దేవస్థానం అధికారులు, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, రాఘవయ్య, శైలజ, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డి, బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, కృష్ణారెడ్డి, ఆలయ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ మోహన్, రవి పాల్గొన్నారు.



## జనవరి 16న ఎస్వీ గోశాలలో గోపూజ మహోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో జనవరి 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 10.30 గంటల వరకు శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం, పూజ, హారతి కార్యక్రమం జరుగనుంది. ఉదయం 10.30 గం.ల నుండి 11.15 గం.ల వరకు గోపూజ, కటమ, అశ్వ, వృషభ, గజ పూజ జరుగనుంది. తదుపరి 11.15 గం.లకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల క్రాస్ హైవే రోడ్డులో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి 10:30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొని వెళ్ళిపోయింది. గ్రామస్థులు గమనించి వెంటనే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. దీంతో రొంపిచెర్ల ఎస్ఐ మధుసూదన్ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తికి సంబంధించిన వారు ఉంటే కల్లూరు సర్కిల్ సీఐ 9490617885, రొంపిచెర్ల ఎస్ఐ 9440900709, పోలీసు స్టేషన్ రైటర్ 9491778521 నంబర్‌లకు సంప్రదించాలన్నారు.



## హస్తకళా నైపుణ్యభివృద్ధి సంస్థ చైర్మన్ కలిసిన జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జనసేన జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్‌ని పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుంగనూరు జనసేన నాయకులు కోలా సోమశేఖర్, నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్, పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ, శివ ఆయనను కలిసి పార్టీ బలోపేతం, పుంగనూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజాసమస్యలపై చర్చించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీస్తుళ్లేలా సమన్వయంతో పనిచేయాలని డా.హరిప్రసాద్ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, ప్రజలకు అందుబాటులో ఉండే కార్యక్రమాలపై కీలకంగా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు.



## విలువల బడి.. నవ సమాజానికి ఒరవడి... ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** విలువల బడి..నవ సమాజానికి ఒరవడని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని పైపాల్యం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం 'విలువల బడి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు కూడా అందించాలన్న గొప్ప లక్ష్యంతో 'విలువల బడి' కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విలువలతో కూడిన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఃవిలువల బడిఃని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, మానవతా విలువలు తెలియజేస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజ గోపాల్, కడ నెంబర్ రామచంద్రన్, మండల యువత అధ్యక్షులు కనక రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

## కాపులూరు ఆధ్వర్యంలో శుభదిన్ భోజన కార్యక్రమం



**చిట్టమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం శుభదిన్ భోజన కార్యక్రమంలో భాగంగా చిట్టమూరు మండలం ఎల్లసిరి మోడల్ ప్రైమరీ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామయ్య ఆచారి ఆధ్వర్యంలో 68 మంది విద్యార్థులకు చైన్, అరటిపండ్లు,స్వీట్లను పంపిణీ చేశారు. విందు భోజనాన్ని ఆయన స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసే ప్రతి కార్యక్రమంలోనూ మా తోడ్పాటు ఉంటుందన్నారు.గతంలో విద్యా పథకాలకు మాజీ ముఖ్యమంత్రి తన పేరును పెట్టుకుంటే కూటమి ప్రభుత్వంలో ప్రజలు గర్వించదగ్గ పేర్లను విద్యా పథకాలు పెట్టడం ఆదర్శమని కొనియాడారు.విద్యార్థులకు మంచి భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.పాఠశాలకు చెందిన
సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు దేవసేనమ్మ విద్యార్థులకు మినప వడలను ఏర్పాటు చేశారు.విద్యార్థులకు పసందైన భోజనాన్ని అందించిన చెంచయ్య,మినప వడలను ఏర్పాటు చేసిన దేవసేనమ్మలకు ఎంఈఓ-2 భూపయ్య, ప్రధానోపాధ్యాయురాలు వినయవతిలు ధన్యవాదాలు తెలియజేశారు.

## తహశిల్దార్,ఎంపీడీవోలకు శుభాకాంక్షలు తెలియజేసిన అబ్దుల్ రెహమాన్




**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు తహశిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు లకు మండలంలోని కోగిలికి చెందిన మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తహశిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రామయ్యను,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావులకు స్వీట్లు పంచిపెట్టి,శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశంలో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేస్తోంది

**-మంచి పాలన అందించే కాంగ్రెస్కు అండగా నిలవండి**

**-జెడ్ ఆర్ వో త్రిబువన్ పిలుపు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని,అన్నదమ్ముల కలసి జీవిస్తున్న వారి మధ్య కులమతాల పేరుతో చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని జెడ్ ఆర్ వో త్రిబువన్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తోందన్నారు. దేశ ప్రజలు ఏం తినాలి,ఎలాంటి దుస్తులు వేసుకోవాలి, ఏ మతం అనుసరించాలి అని తానే నిర్ణయిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలన దేశానికి అత్యవసరమని దీనిని గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యువజన కాంగ్రెస్ లో మండల, అసెంబ్లీ కమిటీలకు,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. 21వ తేదీ నాటికి నామినేషన్ల స్వీకరణ పూర్తి చేస్తామన్నారు.ఈ నెల 7 నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని కూడా స్వీకరిస్తామన్నారు.ఈ ప్రక్రియ అంతా ఆన్లైన్ లోనే పూర్తవుతుందని ఆయన వివరించారు.35 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులని ఆయన చెప్పారు.రాష్ట్రంలో తిరుపతి,ప్రకాశం,విజయనగరం జిల్లాలు ఎస్సీలకు రిజర్వేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి కార్యకర్త దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు బాల గురవం బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఒకటి రాజ్యాంగబద్ధంగా సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తోందని వివరించారు.విద్యార్థి, యువజన, మహిళ ఇతర విభాగాల అన్నింటికీ ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిరుస్తోందని వివరించారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కులమతాలకు పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు రాజకీయంగా ఎదగడానికి మంచి వేదిక అన్నారు. సమావేశంలో గౌడపేరు చిట్టిబాబు,తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు,పీసీసీ జనరల్ సెక్రటరీ తమటం వెంకట నర్సింహులు, శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ తలపామోదర్ రెడ్డి,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిన్నే మల్లికార్జున్ పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిశీలనకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయం

**-కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**-ఏపీఈసీఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 27 వేల మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిశీలనకు ఐదు మందితో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షణీయమని,ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీఈసీఈఏ జి-3045) ఎం.సుధాకర్ అన్నారు.మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలపై అందజేసిన గ్రీవెన్స్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిగణలోకి తీసుకుని చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఏపీ ట్రాన్స్కో యాజమాన్యం తృతీయ పక్ష కాంట్రాక్టర్ల ద్వారా పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యల సమగ్ర పరిశీలన కోసం గత ఏడాది అక్టోబర్ 27వ తేదీన ఐదు మందితో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో ఏపీ జెన్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మ (ఐఏఎస్),ఏపీ ట్రాన్స్కో జేఎండి (హెచ్ఆర్ అండ్ అడ్మిన్) జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ (ఐఏఎస్), ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి(ఐఏఎస్),ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీ తేజ్ ఇమ్మాడి (ఐఏఎస్),ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి లను ప్రభుత్వం ఏర్పాటు చేసి,మూడు నెలల లోపు కార్మికులకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి,ఆ నివేదికను ఏపీ ట్రాన్స్కో సీఎండీకి సమర్పించి, అదే నివేదికను ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప కమిటీ ముందుంచి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు.పిఆర్సి 2022 అరియర్స్ కాంటాక్ట్ విద్యుత్ కార్మికులకు పూర్తిగా చెల్లించడం,10 మరియు 20 ఏళ్ల సర్వీస్ ఇన్సెంటివులు అమలులోకి రావడం,10 లక్షల వరకు మెడికల్/రిస్క్ కవరేజ్ యాజమాన్యం ద్వారా అమలులోకి రావడం,ఈపీఎఫ్ నిబంధనల ప్రకారం 15 వేల రూపాయలు పరిమితిలోనే చెల్లింపులు జరగడం ఆనందంగా ఉందన్నారు. ప్రధానంగా కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల రెగ్యులరైజేషన్ సమస్య ఇప్పటికీ తేరలేదని ఈ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని సుధాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## భోగాపురం ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు కర్త కర్మ క్రియ అంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు : మాజీ ఎమ్మెల్సీ గౌనువారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** భోగాపురం ఎయిర్పోర్ట్ కు కర్త కర్మ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ శాసన మండలి సభ్యులు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం శాంతిపురం లో ఆయన విలేకరులతో మాట్లాడారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఆలోచన చేసింది, చంద్రబాబు ప్రభుత్వమన్నారు. నిర్మాణం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. 2014-19 మధ్య కాలంలోనే భోగాపురం ఎయిర్ పోర్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఐదేళ్ల గ్యాప్ తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చాక ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టించిందన్నారు. 95 శాతం పనులను పూర్తి చేయించిందని ఆయన తెలిపారు. 2026 జనవరి 4 తేదీన భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి ఫ్లైట్ ల్యాండ్ అయిందన్నారు.మరో ఆరు నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తిస్థాయిలో ప్రారంభోత్సవం కానుందని తెలిపారు. ఆలోచన మొదలు అనుమతులు,నిర్మానం వరకు టీడీపీ ప్రభుత్వమే కృషి చేసిందన్నారు. శంకుస్థాపన మొదలు నిర్మాణం పూర్తి చేయడం వరకు కూటమి ప్రభుత్వమే పని చేసిందని తెలిపారు. అయితే ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి కావడానికే తామే కారణం అన్నట్టుగా వైసీపీనాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భోగాపురం ఎయిర్ పోర్టు గురించి వివిధ సందర్భాల్లో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలను ఉత్తరాంధ్ర ప్రజలు మరిచిపోలేదన్నారు.ప్రజలు అన్నీ గుర్తుంచుకున్నారని ఆయన తెలిపారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకంటూ అన్న మాట వాస్తవం కాదా, వీడియో క్లిప్పింగ్ చూపించాలా అంటూ ప్రశ్నించారు. కోర్టులకు వెళ్లి భోగాపురం ఎయిర్ పోర్టును ఆపేద్దామని బహిరంగంగా ప్రకటించింది వాస్తవం కాదా అని నిలదీశారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టులోనే మధ్యాహ్నం పూట ఈగలు తొలుకుంటున్నారని. ఇంకా కొత్త ఎయిర్ పోర్టు ఎందుకు అని ఉత్తరాంధ్రను అవమానించేలా కామెంట్ చేసింది వాస్తవం కాదా అన్నారు.

## పివిఆర్ పవార్ ఆశయాలు మహోన్నతమైనవి

**- లైబ్రరీ రూమ్ ప్రారంభోత్సవంలో వక్తలు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సంపాదించిన సంపదను ఎంతో కొంత సమాజ హితం కోసం వినియోగించాలని ఆలోచించి, దానికి అనుగుణంగానే తమ పూర్వీకులు నుండి ఇప్పటి వరకు పి.వి.ఆర్. కుటుంబ సభ్యులు చేతులమీదుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పవార్ కుటుంబ ఆశయాలు మహోన్నతమైనవి అని పి.వి.ఆర్. కుటుంబీకులు పేర్కొన్నారు. పి.వి.ఆర్. కుటుంబం దాతృత్వంతో ఏర్పాటైన తమ పాఠశాల లోని విద్యార్థులకు గ్రంథలయ ఆవశ్యకతను ఉపాధ్యాయులు తెలియజేయడంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన గ్రంథలయం రూమ్ ను ఏర్పాటు చేయాలని పి.వి.ఆర్. కుటుంబం తమ సంస్థల ద్వారా గ్రంధాలయం రూమ్ ను ఏర్పాటు చేసి, ఈరోజు దానిని ప్రారంభించి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం స్వర్గీయ పి.వి.రామచంద్రరావు మరియు స్వర్గీయ సరస్వతి బాయి చిత్రపటాలకు పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పివిఆర్ గ్రూపు డైరెక్టర్లు పరమేశ్వర రావు వి.పవార్ మాట్లాడుతూ తమ తాత స్వర్గీయ పి.వి.రామచంద్రరావు సంకల్పంతో తమ నానమ్మ పేరిట ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు గ్రంథలయాన్ని ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు పుస్తక పఠనం విలువ తెలుసుకొని పుస్తకాల ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలకు పివిఆర్ కుటుంబం ఆది నుంచి అండగా నిలబడి ఉన్నతంగా అభివృద్ధి చెందేలా చేయూత ఇవ్వడం హర్షనీయమన్నారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ పివిఆర్ కుటుంబం అటు పాఠశాలల్లో సదుపాయాలు కల్పన, మున్సిపల్ టీచర్లను నియమించి చిన్నారులు జ్ఞాన జ్యోతులు వెలిగించడానికి చేస్తున్న కృషి ఎనలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూపు డైరెక్టర్లు ప్రతాప్ రావు వి.పవార్, జనార్దన్ రావు జె.పవార్, ముకుందరావు జె.పవార్, పి.వి.శివశంకర్, స్థానిక ప్రముఖులు రిటైర్డ్ జడ్జి రాధాకృష్ణ, గురు దశరథన్, మోహన్ రావు, శెట్టిపల్లి సుబ్రహ్మణ్యం, శెట్టిపల్లి సురేష్, జీవి రమణ మూర్తి (స్వామి), మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, షేక్ మహబూబ్ భాషా, రత్నం రెడ్డి, మహేశ్వర రావు పడోల్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాంత బద్ధవిరోధి జగన్మోహన్ రెడ్డి

## - తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తను పుట్టి పెరిగిన, తన కుటుంబానికి రాజకీయంగా వెన్నుదన్నుగా నిలిచిన రాయలసీమ ప్రాంతానికి వీలైనంత వరకు ద్రోహానికి పాల్పడే సీమ బద్ధ విరోధి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. రాయలసీమలో 102 ప్రాజెక్టులు పనులను ప్రీ క్లోజర్ చేసిన జగన్.. తీరని ద్రోహం చేశాడని, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పూర్తికి జగన్ తన ఐదేళ్ల పాలనలో కనీసం ప్రయత్నించలేదని ఆరోపించారు. జగన్ అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా 198 సాగునీటి ప్రాజెక్టు పనులను ఏకపక్షంగా రద్దు చేశారని, వాటిలో సీమ ప్రాంతానికి చెందినవి 102 ఉన్నాయి. అలాగే అవగాహన, ఆలోచన లేకుండా అహంకారంతో సాగునీటి రంగాన్ని నాశనం చేసారు.రాయలసీమ పాలిట శనిలా దాపురించాడు జగన్. ఈ ప్రాంత నీటి అవసరాలను తీర్చే గుండెకాయ లాంటి హంద్రీనీవా ప్రాజెక్టుపై జగన్ ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది సున్నా అని ఆరోపించారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను శ్రీకారం చుట్టి పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే.రాయలసీమలో ఏ ప్రాజెక్ట్ పేరు చెప్పినా గుర్తుకు వచ్చేది ఎన్టీఆర్ , చంద్రబాబు అని కొనియాడారు. సీఎం చంద్రబాబు 100 రోజుల్లో 738 కిలోమీటర్లు మేర హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి కుప్పం వరకూ నీరిచ్చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో ఈ ప్రాజెక్టు కోసం రూ. 3,890 కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. శ్రీశైలం నుండి వరద జలాలను మళ్లించి సీమ జిల్లాల్లో 6.025 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగు నీరు ఇవ్వడం హంద్రీ - నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు లక్ష్యం.గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే హంద్రీ-నీవా పనులు 47 శాతం పూర్తయ్యాయి.జగన్ హయాంలో గంపెడు మట్టి కూడా పోయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోనే రూ.2,226 కోట్లతో కాలువల్లో లైనింగ్ పనులు పూర్తిచేసి కుప్పానికి కృష్ణా జలాలను తీసుకెళ్ళారని తెలిపారు.

# ఇబి గవర్నెనెస్ అప్లికేషన్స్ పై అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మురళీ క్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు , పరిపాలనాధికారులకు, ఎంపిపి, సీనియర్ అసిస్టెంట్లకు జూనియర్ అసి సెంట్లు కు, పంచాయతీ కార్యదర్శులకు డివిజన్ స్థాయిలో ఇ గవర్నెన్స్ పై అవగాహన కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు 7 తేది కూడ మండలాల వారీగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇ గవర్నెన్స్ అంటే సమాచార, కమ్యూనికేషన్, టెక్నాలజీలను ఐసిటిఎస్ ఉపయోగించి ప్రభుత్వ సేవలను గ్రామీణ పౌరులకు వేగంగా సమర్థవంతంగా పారదర్శకంగా అందించడం ఇది ప్రభుత్వ కార్యకలాపాలను మెరుగుపరచడం అవుతుందని అన్నారు. అదేవిధంగా పౌరులు ప్రభుత్వంతో సులభంగా సంబాషించడానికి వీలు కల్పించడం, ప్రభుత్వ సేవలను సులభంగా య్యాస్ చేసేలా చేయడం, ఆధార్, పాన్, జనన ధృవీకరణ పత్రాలు కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా పన్నులు చెల్లింపులు, ప్రభుత్వం పోర్టల్స్ ద్వారా సమాచార లభ్యత. సంక్షిప్తంగా ఇబి గవర్నెన్స్ అనేది డిజిటల్ టెక్నాలజీ సహాయంతో ప్రభుత్వ పాలనను అధునీకీకరించి ప్రజలకు చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు.



# పిహెచ్‌సి పరిధిలో గర్భిణీ స్త్రీల నమోదు పక్కాగా జరగాలి

## ఆరోగ్య స్థితిగతులను మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షించే దిశగా చర్యలు చేపట్టండి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్.** మాతా శిశు సంరక్షణలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలో గల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు బాధ్యతా యుతంగా పనిచేసేలా మెడికల్ ఆఫీసర్లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి టి సుధారాణి ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారుల తో మాతృ మరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ సి హెచ్ కార్యక్రమం నందు గర్భిణీ స్త్రీల నమోదు, వారికి ఇవ్వవలసిన సేవలు ఖచ్చితత్వంతో పూర్తిస్థాయిలో అందించిన ఎడల పూర్తి స్థాయిలో మాతా శిశు మరణాలు నివారించవచ్చునన్నారు.గర్భిణీ స్త్రీల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా అంగన్వాడీ రిజిస్టర్ నందు సరి చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు సరైన సమయంలో పోషకాహారం అందించడం ద్వారా రక్తహీనత సమస్యలను నివారించ వచ్చునన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణీలలో రక్తహీనత సమస్య తలెత్తకుండా గర్భధారణ దాల్చిన సమయం నుండి డెలివరీ అయ్యేంత వరకు ఆ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. దీనితోపాటు హై రిస్క్ గర్భవతుల పట్ల ఎప్పటి కప్పుడు వారి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకొని అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు బిపి, షుగర్, హై బి పి చెక్ చేస్తూ, అవసరమైతే సుక్రోస్ ఇంజక్షన్ ను వేయించి రక్తహీనత లేకుండా పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తు సేవలు అందిస్తే రక్తహీనత లేకుండా చూడొచ్చని తెలిపారు. జిల్లాలో గత 6 నెలలలో జరిగిన మూడు మాతృ మరణాల పై జిల్లా కలెక్టర్ గారు డాక్టర్లు సిబ్బందితో ప్రత్యక్ష సమీక్ష నిర్వహించి, హై రిస్క్ గర్భిణీ స్త్రీల పై ప్రత్యేక నిఘా ఆవసరమని, గర్భస్థ సమయం నుంచి కాన్పు అయ్యే వరకు తప్పనిసరిగా డాక్టర్లు నాలుగు చెకప్ లతో పాటు పౌష్టికాహారం , హైరిస్కు లక్షణాలు, రక్తహీనత మొదలగు వాటికి ఎప్పటికప్పుడు చికిత్స చేస్తూ అత్యవసరమైతే పెద్ద ఆస్పత్రికి రిఫర్ చేసి సులభ కాన్పు అయ్యేటట్లు చూడాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా టీనేజీ ప్రెగ్నెన్సీ పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి నెల పి హెచ్ సి నందు జరిగే ప్రధానమంత్రి



సురక్షత మాతృత్వ అభియాన్ 9వ తారీఖున ఖచ్చితంగా అందరూ గర్భిణులకు పరీక్షలు నిర్వహించి, పౌష్టికాహారం పై సూచనలు ఇచ్చి మందులు పంపిణీ చేయాలన్నారు. ఎవరికైనా గర్భిణీకి క్లిష్టతర సమస్యలు ఉంటే (గుండెజబ్బులు, థైరాయిడ్,బిపి ,షుగర్) వారికి ప్రత్యేకంగా చికిత్స చేయించాలన్నారు. హైరిస్క్ గర్భిణీలను ముందస్తుగానే గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స, రిఫరెన్స్, ఒక వారం ముందే ఆసుపత్రి నందు జాయిన్ చేయించుట, సులభకాన్పు అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రతినిత్యం గర్భిణీల పై ఆశ కార్యకర్త ఏఎన్ఎం లు ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే మాతృ మరణాలు జరగకుండా చూడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ హెచ్ స్ డా.పద్మాంజలి, డా.వెంకట ప్రసాద్, డా.ఉషశ్రీ, డా.లత, డా.ప్రవీణ, డా.అనూష, డా.అయేషా, డా.ప్రశాంతి, వెంకటేశ్వరి, రోజారాణి, మోహన్ బాబు,కిరణ్ కుమార్, సంబంధిత ఏ ఎన్ ఎం, ఆశా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) ఆశా డే కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ చంద్ర మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో ప్రజలకు అందాల్సిన ఆరోగ్య సేవలు, గర్భిణీలు, చిన్నపిల్లల సంరక్షణపై ఆశా కార్యకర్తలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్ర మహేష్ మాట్లాడుతూ, చిన్నపిల్లలకు టీకాలు కచ్చితంగా వేయించాల్సిన అవసరం ఉందని, టీకాల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అలాగే గర్భవతులను తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని, ముఖ్యంగా హై రిస్క్ గర్భవతులను పెద్ద హాస్పత్రులకు రిఫర్ చేసే విధంగా అప్రమత్తంగా ఉండాలని ఆశాలకు సూచించారు. గ్రామంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మంచి ఆరోగ్యవంతమైన సేవలు అందించడం ఆశాల ముఖ్య బాధ్యత అని తెలిపారు. అదేవిధంగా టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, లక్షణాలు ఉన్నవారిని వెంటనే పరీక్షలకు పంపించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, త్రాగునీటి ట్యాంకులకు క్లోరినేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ చంద్ర మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల సూర్యనారాయణ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్), విజయ (హెల్త్ సూపర్వైజర్), చంద్రశేఖర్, ఆశా కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలంలోని వరిగపల్లె ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను ఆక్మసిక తనీఖి చేసారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. జి.ఎఫ్. ఎల్.ఎన్ పరీశిలించారు. సంతృప్తి వ్యక్తంచేసినారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని తల్లిదండ్రులకు,ఉపాద్యాయులు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అలాగే ఉన్నతపాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వందరోజుల కార్యక్రమంను పరీశిలించి,టెస్ట్ పేపర్లు అన్ని విషయాలను నిశితంతా పరిక్షంచినారు. రైజింగ్ స్టార్ ఉన్న వారిని సైనింగ్ స్టార్ లోకి మార్చడానికి ఉపాద్యాయులు నిరంతరం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. డి.ఇ.ఒ. వెంట మండల విద్యాశాఖ అధికారి హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్ ఉన్నారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ హెచ్.యం రమాబాయి, ప్రాథమిక పాఠశాల హెచ్.యం .జె.హిమబిందు,అఖిలెండేశ్వరి.సబీర్,పూర్ణిమ,మరియు ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.



## పాపాట్ రావ్‌ను సత్కరించిన బిఎంజి రెడ్డి బృందం

**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మహారాష్ట్ర షిరిడి మేయర్ పాపాట్‌రావ్ ఘనంగా సత్కరించిన రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజి రెడ్డి, మిత్ర బృందం. తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రేణిగుంటలో మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రియా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మపతిరాయల్, తెలుగుదేశంయువత రాజా, భరత్, తులసి, ఢిల్లీ, షబ్బీర్ పాల్గొన్నారు.



## రైతులకు పాస్ బుక్‌లు పంపిణి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని మండలంలోని పెన్నేపల్లి పంచాయతీ భవనం నందు మంగళవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసారు. రీ సర్వే చేయబడిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ సి. హెచ్ హరి కృష్ణ చేతుల మీదుగా రైతులకు పంపిణి చేశారు. దీంతో రైతులు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి సుమతి, రైతులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికి సహకరించండి : తాళ్లూరి శివ

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వివిం థామస్‌ను పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షులు తాళ్లూరి శివ నాయుడు కోరారు మంగళవారం నాడు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు చేశారు. మాట్లాడుతూ ఎమ్మెల్యే మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీలర్ రామయ్య పార్థివ దేహానికి నివాళులు

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం రౌతు సూరమాల గ్రామానికి చెందిన డీలర్ రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు, ఆయన పార్థివ దేహానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసు దేవ నాయుడు, తెలుగుదేశం నేత మాజీ ఎమ్మెల్యే ఎస్సివి. నాయుడు కుమారుడు ఎస్సి వి దిలీప్ నాయుడు, తొట్టంబేడు మండల వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం,, చింత రాజేంద్రలు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## ఆకతాయిల ఆటలు ఇక చెల్లు

### పోలీస్ నిఘాలో డ్రోన్ మెరాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మంగళవారం రాత్రి పుంగనూరు అర్బన్ సి సుబ్బరాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లె డిఎస్పి మహేంద్ర, సూచనలతో పట్టణంలో పాఠశాలలో, కళాశాలలు, వదిలే సమయంలో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని, మాదకద్రవ్యాల విక్రయాలు, ఆకతాయిల వేధింపులు (ఈవ్ టీజింగ్), గొడవలు వంటి ఘటనలు జరగకుండా విద్యార్థులకు సురక్షతమైన వాతావరణం కల్పించడం మా ప్రధాన లక్ష్యం అని ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై డ్రోన్ మెరాలతో ప్రత్యేకం నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీకాళహస్తి పాడి రైతుల అభివృద్ధే బొజ్జల కుటుంబం ధ్యేయం

### లీటరుకు మూడు రూపాయలు పెంపు
### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి కోఆపరేటివ్ మిల్క్ సప్లై సొసైటీ లిమిటెడ్ వారి మహాజన సభకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. శ్రీకాళహస్తి కోఆపరేటివ్ మిల్క్ సప్లై సొసైటీ లిమిటెడ్ వారి మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ మహాజన సభకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాడి రైతులకు సంక్రాంతి కానుక బోనస్ లీటరుకు మూడు రూపాయలు వంతన మొత్తం 82, 01,024.85/ అదేవిధంగా 16/01/2026 నుండి ఆవు పాలు కొనుగోలు ధరను 32 రూపాయలు నుండి 35 రూపాయలకు ఆవు పాలు అమ్మకపు ధరను 37. రూపాయలకు, గేదె పాలు కొనుగోలు 50 రూపాయలూ నుండి 55 రూపాయలకు పెంచడం జరిగింది. ఈ మహాజన సభకు అతిధులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కాపు గున్నేరి పిఎసిఎస్ చైర్మన్ వి బత్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాజన సభను జయప్రదం చేసినందుకు సంఘం చైర్మన్ మునగాల మధుసూదన్ రావు కార్యవర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి , రామయ్య, ముని చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, మంగమ్మ, రమణి ధన్యవాదాలు తెలిపారు.





## కొత్తపల్లి మిట్ట జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ ఎస్ఆర్.పురం మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట హైస్కూల్ ప్లస్, పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న నూరు రోజుల ప్రోగ్రాంను తనిఖీ చేశారు. రైజింగ్, షైనింగ్ పిల్లలకు వారి ప్రోగ్రెస్ మార్కులను చూసి సమీక్షించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శాంతికి సూచనలు ఇచ్చారు. ప్రార్థనా సమావేశానికి హాజరై విలువలతో కూడిన విద్య అవసరమని గురువుల పట్ల వినయ విధేయతలు చూపాలని వారి మార్గ నిర్దేశంలో నూటికి నూరు శాతం మార్కులు పొందాలని పిల్లలకు తెలిపారు. అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు అరుణాచల రెడ్డి, సబర్మతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రెడ్డప్ప నాయుడు, ఉమామహేశ్వరి, ధనంజయలు, శివాజీ, జాహ్నవి, పిఈటి సుకుమార్, బండి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.





## మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు శిక్షణ

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వెలుగు కార్యాలయం నందు ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఏవిధంగా ఉండాలి అనే దానిపై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు మంగళవారం నుండి 4 రోజులు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. వెలుగు ఏపీయం ప్రసన్న కుమారి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వెలుగు కార్యక్రమం ప్రారంభించిన తర్వాత మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలు సాధించారని వాటిని చార్ధుల వారి ద్వారా చూపించడం జరిగింది. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది ప్రతి వ్యక్తికి కల, కుటుంబం కల, గ్రామం కల ఉండాలని గమ్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కల సాకారం చేసుకోవడానికి ఎలాంటి చిక్కుముడులు వస్తాయి, వాటిని ఎలా అధికమించాలి, ఆదర్శ గ్రామం ఏర్పాటు కావాలంటే ఏవిధంగా ముందుకు సాగాలి అనే విషయాలపై శిక్షణ కొనసాగుతుంది, ఇందులో భాగంగా ఈ రోజు పేదరికానికి గల కారణాలు ఏమిటి, వాటిని అధికమించాలి అంటే ఏమి చేయాలి, గ్రామం కలలో ఏమి ఉండాలి అనేది సభ్యులు ను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి ద్వారా చర్చించి అందరి భాగస్వామ్యంతో ప్రెజెంటేషన్ చేయడం జరిగింది, దీని ద్వారా మండలంలో ప్రతి గ్రామం బృందావన గ్రామాలుగా అభివృద్ధి చెందాలని నామకరణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ లు కృష్ణయ్య, ఉమశంకర్, సుధాకర్, మునెయ్య, సుదర్శన, జయకుమారి అకౌంటెంట్ కవిత, మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.



